# ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

మహబూబ్‌నగర్, అక్టోబర్ 10 : జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలను స్వేచ్ఛగా ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకుందాని కలెక్టర్ రవినాయక్ అన్నారు. మంగళవారం జిల్లా అధికారుల సమీకృత కార్యాలయంలోని సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల నేతలతో కలెక్టర్ రవినాయక్, ఎస్పీ నర్సింహాతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం సోమవారం మధ్యాహ్నం షెడ్యూల్ విడుదల కావడం జరిగిందన్నారు. నవంబర్ 3న గజిట్ నోటిఫికేషన్ విడుదల, ఆదే రోజు నుంచి నవంబర్ 10వ తేదీ వరకు నామినేష్లను స్వీకరించనున్నుట్ల తెలిపారు. నవంబర్ 13న నామినేషన్ల పరిశీలన, 15వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని పేర్కొన్నారు. నవంబర్ 30వ తేదీన పోలింగ్ ఉంటుందని, డిసెంబర్ 3న లెక్కింపు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు షెడ్యూల్ విడుదలైనందున ఎన్నికల ప్రవర్తన నియమాలని సోమవారం నుంచే అమల్లోకి వచ్చిందన్నారు. అందువల్ల అన్ని రాజకీయ పార్టీలు, అధికారులు తప్పనిసరిగా నియమావళి పాటించాలని తెలిపారు. ఎన్నికల నియమనిబంధనలను ప్రతిఒక్కరూ పాటించాలని సూచించారు. అనంతరం సంబంధిత ఎన్నికల అధికారులతో వీసీ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.



రాజకీయ పార్టీల నేతలతో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

**ఎన్నికల నియమాలు ఉల్లంఘించొద్దు : ఎస్పీ**

ఎన్నికల నియమనిబంధనలను ఎట్టి పరిస్థితుల్లో ఉల్లంఘించొద్దని ఎస్పీ నర్సింహ అన్నారు. రాజకీయ పార్టీల నేతలకు అవసరమైన ర్యాలీలతోపాటు తదితర అనుమతుల నిమిత్తం సింగిల్ విండో పద్ధతి ప్రకారం ప్రతి ఒక్కరికీ పర్మిషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. రూ.50వేలకు మించి నగదు తీసుకుపోయే వారు శాంతి భద్రతలకు విఘాతం కల్గకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం ఆయా పార్టీల నేతలు పలు సూచనలు, సలహాలను తెలియజేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు సాయిబాబా, అంజయ్య, కురుమూర్తి, బీడీ శ్యాముల్, ఆర్డీవో అనీల్‌కుమార్, రిటర్నింగ్ అధికారులు అనీల్‌కుమార్, మోహన్ రావు, నటరాజు, అధనపు ఎస్పీ రాములు పాల్గొన్నారు.

## పోలీసులకు ప్రతిఒక్కరూ సహకరించాలి

- లైసెన్స్ గన్‌లను పీఎస్‌లలో అందజేయాలి
- ఎస్పీ నర్సింహ

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, అక్టోబర్ 10 : అసెంబ్లీ ఎన్నికలను స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణ ంలో నిర్వహించేందుకు ప్రతిఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్పీ నర్సింహ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ తన చాంబర్‌లో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా వివిధ రకాల అనుమతులకు సింగిల్ విండో పద్ధతి ఉంటుందని నిబంధనల ప్రకారం అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్నికల సజావుగా నిర్వహించేందుకు ఓటర్లు భయాబ్రంతులకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే పోలీసులను ఆశ్రయించాలని తెలిపారు. నగదు, మద్యం సీజ్ చే యడం జరుగుతుందని, 50వేలకు మించి నగదు తీసుకెళ్లేవారు. తప్పనిసరిగా సరైనా ఆధారాలను చూపించాలని, అలాగే ఓటర్లను మభ్యపెట్టే విధంగా పంపిణీ వంటివి చేపట్టడం నేరమని ఆయన తెలిపారు. ఎన్నికలలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఆయన తెలిపారు. లైసెన్స్ ఉన్న వెపన్‌ని కలిగిన వారు స్థానిక పోలీసు స్టేషన్‌లో అప్పగించాలని ఆదేశించారు. ఎన్నికల కోడ్ పూర్తయిన తర్వాత తిరిగి నిబంధనల మేరకు పొందవచ్చు పేర్కొన్నారు.

## ఆర్టీసీ దసరా ఆఫర్

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 10 : దసరా పండుగను పురస్కరించుకొని ఆర్టీసీ బస్సులో ప్రయాణించే వారి టీఎస్ ఆర్టీసీ ఆఫర్ ప్రకటించి. ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు, మళ్లీ 28 నుంచి 30వ తేదీ వరకు బస్సుల్లో ప్రయాణించే టీఆర్‌ఎస్ ఆర్టీసీ ఆఫర్ అందజేస్తున్నట్లు ఆర్‌ఎం శ్రీదేవి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఆ తేదీల్లో ప్రయాణించే వారు టికెట్ వెనుక తమ పేరు, ఫోన్ నెంబర్ రాసి బస్టాండ్లలోని డ్రాప్ బాక్సుల్లో వేయాలని సూచించారు. ప్రతి రీజియన్ పరిధిలో ఐదుగురు పురుషులు, ఐదుగురు మహిళలను ఎంపిక చేసి నగదు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. డ్రా ద్వా రా ఎంపిక చేసి రాష్ట్ర వ్యాప్తంగా 110 మందికి ఒక్కొక్కరికీ రూ.9,900 చొప్పున రూ.11లక్షల నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు.

## టేకు చెట్ల పరిశీలన



టేకు చెట్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ యాదయ్య

మహ్మదాబాద్, అక్టోబర్ 10 : మండలంలోని వెంకట్‌రెడ్డిపల్లిలో పాండురంగ స్వామి ఆలయం వద్ద 2017లో నాటిన టేకు చెట్లను మంగళవారం అదనపు కలెక్టర్ యాదయ్య పరిశీలించారు. భూత్పూర్ మండలం కరివెన ప్రాజెక్టు వద్ద ఇలాంటి మొక్కలు నాటి సంరక్షించడానికి ఉదహరణగా ఈ టేకు చెట్లను భూత్పూర్ ఈజీఎస్ సిబ్బందికి చూపించి అవగాహన కల్పించా రు. గుట్ట రాళ్లల్లో 30 వేల టేకు మొక్కలు నాటి వాటిని సంరక్షించి గ్రామ పంచాయతీ సంపదగా కాపాడుతున్నారని, అలా గే కరివెన ప్రాజెక్టు వద్ద మొక్క లు నాటి వాటిని సంరక్షించుకునే బాధ్యత తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటమ్మ, హరిచంద్రుడు, ఈసీ ఆంజనేయు లు, గండీడ్, భూత్పూర్ మండలాల ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన



విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల అధ్యాపకులు

పాలమూరు, అక్టోబర్ 10 : జిల్లా కేంద్రంలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మహేశ్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి ఈనెల 12, 13, 14, 15వ తేదీల్లో జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైన సందర్భంగా కళాశాల యా జమాన్యం, అధ్యాపక బృందం మంగళవారం సమావేశం ఏర్పాటు చేసి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కళాశాల విబాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పీయూలో ప్రీ ఆర్‌డీ ఎంపికలు



సమావేశంలో మాట్లాడుతున్న రామావాత్ సైదా

పాలమూరు, అక్టోబర్ 10 : స్థానిక పాలమూరు విశ్వవిద్యాలయంలో మంగళవారం స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో పీయూ పరిధిలోని డిగ్రీ/పీజీ విద్యార్థులకు గీత ఠాగూర్, రమావత్ సైదాల ఆధ్వర్యంలో ప్రీఆర్‌డీ ఎంపికలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులకు రన్నింగ్, పరేడ్, కల్చరర్ యాక్టివిటిస్, ఇంటర్వ్యూలు నియమ నిబంధనలు నిర్వహించారు. అందులో ప్రతిభా పాటవాలను చూపిన విద్యార్థులను ఎంపిక చేసి త్వరలో ఢిల్లీలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రదర్శనలో పాల్గొననున్నట్లు ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవరుచుకోవాలని, ప్రకృతి విపత్తులు ఎదురైనప్పుడు స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ రవికుమార్, డాక్టర్ అర్జున్‌కుమార్, గాలేన్న, జ్ఞానేశ్వర్, డాక్టర్ శివకుమార్, వివిధ కాలేజీల ప్రోగ్రాం ఆఫీసర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జెండాలు, బ్యానర్లు తొలగించాలి

కోయిలకొండ, అక్టోబర్ 10 : గ్రామాల్లో రాజకీయ పార్టీల జెండాలు, బ్యానర్లను తొలగించాలని తాశీల్దార్ భరత్‌గౌడ్, ఎంపీడీవో జయరాం సూచించారు. మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతూ గోడలపై వేసిన పార్టీల గుర్తులు కనిపించకుండా సున్నం, కలర్ వేయించాలని సూచించారు. వివిధ పార్టీల జెండాలకు, రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని తెలిపారు. గ్రామాల్లో గోడలకు ఉన్న వివిధ పార్టీల గుర్తులకు పంచాయతీ సిబ్బంది రంగులు వేశారు.


**Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar**
**ARB. Claim No.255 of 2022**

**Between**
SHRIRAM RAGHAVENDRA CHITS (P) Ltd. BR. Mahabubnagar ... **Disputant**
And
B. Ramanjaneyulu and others ...**Opponents**

**NOTICE**

To
1) B.Ramanjaneyulu S/o B. Venkataiah, aged 38 years, Occ: Business, R/o H.No.2-147, Muni moksham (V), Hanwada (M), Mahabubnagar (D)
2) Pasha, S/o Mahaboob Ali, aged 39 years, Occ: School Asst. (Bio-Science), O/o M.P.H.S., Renivata (V), Maddur (M), Narayanapet (D), R/o H.No.1-12, Dammaipally (V), Koilkonda (M), Mahabubnagar (D).
3) Narsimulu, S/o Bhemmaih, aged 53 years, Occ: L.F.L Head Master, O/o Primary School, Yenugonda, Mahabubnagar town & Dist. R/o H.No.1-10-5/14/B7, Shashab Gutta of Mahabubnagar town & Dist.
4) A. Venkatesh S/o A. Hanmaiah, aged 35 years, Occ: Police Constable No.4223, O/o Police Station at Rajapur (V&M), Mahabubnagar (D), R/o H.No.2-100/1, S.C. Colony, Kulakcherla (V&M), Mahabubnagar (D).
5) N. Keshavulu, S/o N. Kurumaiah, aged 34 years, Occ: Excises Constable, O/o Exsies Superindent Office, Jogulamba Gadwal Dist, R/o H.No.5-46, Hanwada (V&M), Mahabubnagar (D).
6) V. Baba S/o V. Pentaiah, aged 36 years, Occ: RTC Conductor Gr-II, O/o T.S.R.T.C, Uppal Deport , Hyderabad town & Dist, R/o H.No.3-35, Gandeed (V&M), Mahabubnagar (D). **Opponents No.1 to 6**

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **21-10-2023** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

**"By the order of the Arbitrator"**
Mahabubnagar

**S. MALLA REDDY** Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415



నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**
**ప్రముఖ పాఠశాలలో పనిచేయుటకు కావలెను**
డ్రైవర్లు జీతము 10000/- నుండి 13000/-
కంప్యూటర్ ఆపరేటర్ జీతము 10000/- నుండి 15000/-
నైట్ వాచ్‌మెన్ జీతము 6000/- నుండి 8000/-
ఆయాలు జీతము 6000/- నుండి 8000/-
ఆఫీస్ బాయ్‌లు జీతము 7000/- నుండి 9000/-
సం.ప్ర. సెల్ నెం.6300128893.

**WANTED**
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

**PLOT FOR SALE**
★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

**WANTED**
★మహబూబ్ నగర్ జిల్లాలో కొత్తగా ప్రారంభించే రియల్ ఎస్టేట్ కంపెనీలో కమీషన్ పై పనిచేయుటకు ఏజెంట్లు కావలెను. ఫోన్: 9491649333.
NT-310345

**WANTED**
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640468899, 9640258899.
NT-310350-All

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794



**యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**

**వేలం కోసం బహిరంగ ప్రకటన**
**తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన**

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: **21 అక్టోబర్ 2023**న మ. **12.30**గం. నుండి మ. **3.30** గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
**రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:**

| క్ర.సం. | బ్రాంచ్ పేరు | వినియోగదారు పేరు | రుణ A/c నం. | బకాయి మొత్తం | డిమాండ్ నోటీస్ తేది | స్థూల బరువు | నికర బరువు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | మహబూబ్‌నగర్ (TG) | మహ్మద్ ముజీబుద్దీన్ | XXXXXXXXXXX3108 | 129991 | 25-ఆగస్టు-23 | 46.140 | 41.990 |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అధారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. **12.30** గం. నుండి మ.**3.30** గం. మధ్య నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

**అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**